# శ్రీ రేణుక మాత అమ్మవారిని దర్శించుకున్న బిజెపి మహిళా మోర్చా సిద్దిపేట జిల్లా అధ్యక్షురాలు ఇర్రి ఉమాసురేష్ రెడ్డి

**దుబ్బాక సిద్దిపేట పవర్ డిసెంబర్ 9 ప్రతినిధి**

సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం పెద్ద గుండవెల్లి శ్రీ రేణుకా మాత అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్న ఉమారెడ్డి.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మవారిని దర్శించుకోవాలని చాలా రోజుల నుండి అనుకున్నాను కానీ ఈరోజు అమ్మవారిని దర్శించుకునే భాగ్యం కలిగిందని ఉమారెడ్డి సంతోషం వ్యక్తం చేశారు, అమ్మవారు కోరిన కోరికలు తీర్చే అమ్మవారిగా దర్శనమిస్తున్నారని రాబోయే రోజుల్లో కుటుంబ సభ్యులతో మళ్లీ ఒకసారి దర్శనం చేసుకొని మొక్కులు చెల్లించుకుంటానని ఉమా రెడ్డి తెలిపారు. శ్రీ రేణుకా మాత ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మహిళా మోర్చా అధ్యక్షురాలిని శాలువాతో



సత్కరించి అమ్మవారి చిత్రపటాన్ని బహుమానంగా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ రేణుక మాత ఆలయ కమిటీ చైర్మన్ ఏల్పుల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# రామకోటి రామరాజు ఓటు పై వేసిన చిత్రం అద్భుతం

- **గజ్వేల్ ACP నర్సింలు**
- **చిత్రంతో మంచి సందేశం ఇవ్వడం రామకోటికే దక్కింది**
- **అవాలతో ఓటే వజ్రాయుధం భారీ చిత్రం అందరిని ఆకట్టుకుంది**
- **ఒక్క ఓటుతో కొందరి తలరాతను మార్చవచ్చు**

**దుబ్బాక సిద్దిపేట పవర్ డిసెంబరు 9 ప్రతినిధి**

రాబోయే స్థానిక ఎన్నికల్లో ఓటు మన జన్మ హక్కు అని అందరు ఓటు ఉపయోగించుకోవాలని కోరుతూ అవాలతో భారీ అద్భుత చిత్రాన్ని రూపొంచారు సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత, శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు రామకోటి రామరాజు. మంగళవారం నాడు గజ్వేల్ ఏసీపి నర్సింలు రామకోటి రామరాజు చిత్రించిన చిత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భక్తిరత్న జాతీయ అవార్డ్ గ్రహీత రామకోటి రామరాజు ఆధ్యాత్మికంగా భక్తిని పంచడమే కాకుండా తన కలంతో అద్భుతమైన కళాఖండాలు చిత్రించడం అభినదనీయం అన్నారు. ఓటే వజ్రాయుధం అని ఓటు గురించి అవాలతో అద్భుతంగా చిత్రాన్ని చిత్రించడం చిత్రం ద్వారా ప్రపంచానికి ఒక మంచి సందేశం ఇవ్వడం రామకోటి రామరాజు సొంతం అన్నారు. ప్రజాస్వామ్య దేశంలో ఓటు ప్రాథమిక హక్కు అన్నారు. ధన బలానికి లొంగకుండా స్వచంగా ఓటు వేయాలన్నారు. భారత పౌరులందరూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు.




ఒక్క ఓటుతో కొందరి తలరాతను మార్చవచ్చన్నారు. గత 30 సంవత్సరాల నుండి ఎన్నో రకాల చిత్రాలను ఎన్నో చిత్రించి నేటి యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. భగవంతుని చిత్రాలు, స్వాతంత్ర సమరయోధుల చిత్రాలు, దేశ రాజకీయ నాయకుల చిత్రాలు చిత్రించడం అందరికీ సాధ్యం కాదని రామకోటి రామరాజుకే సాధ్యం అని ప్రత్యేకంగా అభినందించారు.




# దుబ్బాక: 'ఎన్నికల నియమావళి కచ్చితంగా పాటించాలి'

- **మిరుదొడ్డి ఎస్ఐ సమత**

**సిద్దిపేట పవర్ మిరుదొడ్డి డిసెంబర్ 9**

గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ప్రజలందరూ ఎన్నికల నియమావళిని పాటించాలని మిరుదొడ్డి ఎస్సై సమత సూచించారు. దుబ్బాక ఎస్సై కీర్తి రాజు మిరుదొడ్డి ఎస్సై సమత ఆధ్వర్యంలో పోలీసులు మంగళవారం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ప్రజలందరు ఎన్నికల ప్రవర్తన నియమావళిని పాటించాలని, ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా చూడాలని ప్రజలందరికీ పిలుపునిచ్చారు.



# అవకాశం ఒక్కసారిఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా.



- **10వ వార్డు మెంబర్ అభ్యర్థిగా ఎగ దండిస్వామి**

**సిద్దిపేట పవర్ డిసెంబర్ 9.**

రాజన్న సిరిసిల్లజిల్లా గంభీరావుపేటమండలం గంభీరావుపేట గ్రామంలో గ్రామపంచాయతీ 10 వార్డ్ అభ్యర్థి ఎగ దండి స్వామి మీ ముందుకు వస్తున్నాను 10 వార్డును అన్ని రకాలుగా అభివృద్ధి చేసి చూపిస్తా అవకాశం ఇవ్వండి 3వార్డు అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తా మీరు వేసే ఈ ఓటు ఐదు సంవత్సరాల విలువ చేసే అత్యంత కీలకమైన ఓటు మద్యానికి మాంసానికి బానిసలు కాకుండా భారత రాజ్యాంగం మనకు కల్పించిన ఓటు హక్కును స్వయంగా మనమే వినియోగించుకుని మన వార్డు అభివృద్ధికి నాతో మీకు ఎంత సహాయం కావాలో అంత చేసి చూపిస్తా అని ఈ సందర్భంగా గంభీరావుపేట ఎగ దండి అన్నారు 3వార్డ్ అభ్యర్థిగా భారీ మెజారిటీతో గెలిపించి 3వార్డ్ అభివృద్ధికి మరిన్ని నిధులను సమకూరుస్తానని ఎగ దండి స్వామిఈ సందర్భంగా అన్నారు మీ అమూల్యమైన ఓటు గౌను గుర్తుకు వేసి గ్రామపంచాయతీకి మెంబర్ నన్ను పంపించగలరని కోరుతున్నాను

# ప్రజల్లో ఆత్మస్థైర్యం నింపేందుకే ఫ్లాగ్ మార్చ్ నిర్వహణ...

- **ప్రజల్లో ఆత్మస్థైర్యం నింపేందుకే ఫ్లాగ్ మార్చ్ నిర్వహణ...**

**దుబ్బాక సిద్దిపేట పవర్ డిసెంబర్ 9 ప్రతినిధి**

గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని, ప్రజల్లో ఆత్మస్థైర్యం నింపేందుకే ఫ్లాగ్ మార్చ్ నిర్వహించినట్టు దుబ్బాక సీఐ పాలెపు శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం మండలంలోని హబ్సిపూర్ గ్రామంలో ఏఆర్ పోలీస్ సిబ్బంది, స్థానిక పోలీసుల సహకారంతో గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మద్యం, నగదు, ఇతర వస్తువులతో ఎవరైనా అభ్యర్థులు ఓటర్లను ప్రలోభాలకు గురిచేస్తున్నట్లు సమాచారం ఉంటే తమకు వివరాలను అందించాలని కోరారు. సామాజిక మాధ్యమాల్లో ఎవరైనా విద్వేషపూరితమైన, అభ్యంతరకరమైన కంటెంట్ను పోస్ట్ చేసినా, షేర్ చేసినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. నిష్పక్షపాతంగా, భయం లేకుండా ప్రజలందరూ తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక







ఎస్సైకే కీర్తి రాజు, ఏఆర్ ఎస్సైలు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా.

**సిద్దిపేట పవర్ డిసెంబర్ 9.**

సిద్దిపేట జిల్లా మిరుదొడ్డి గ్రామపంచాయతీ నాలుగో వార్డ్ అభ్యర్థి ధర్మారం మౌనిక మహేష్ మీ ముందుకు వస్తున్నాను నాలుగో వార్డును అన్ని రకాలుగా అభివృద్ధి చేసి చూపిస్తా అవకాశం ఇవ్వండి నాలుగు వార్డు అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తా మీరు వేసే ఈ ఓటు ఐదు సంవత్సరాల విలువ చేసే అత్యంత కీలకమైన ఓటు మద్యానికి మాంసానికి బానిసలు కాకుండా భారత రాజ్యాంగం మనకు కల్పించిన ఓటు హక్కును స్వయంగా మనమే వినియోగించుకుని మన వార్డు అభివృద్ధికి నాతో మీకు ఎంత సహాయం కావాలో అంత చేసి చూపిస్తా అని ఈ సందర్భంగా ధర్మారం మౌనిక మహేష్



అన్నారు నాలుగో వార్డ్ అభ్యర్థిగా భారీ మెజారిటీతో గెలిపించి నాలుగో వార్డ్ అభివృద్ధికి మరిన్ని నిధులను సమకూరుస్తానని ధర్మారం మౌనిక మహేష్ ఈ సందర్భంగా అన్నారు

## కాసులాబాద్ గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థి ముత్యాల బాబాయ్ కొమురయ్య.

**సిద్దిపేట పవర్ డిసెంబర్ 9 మిరుదొడ్డి.**

సిద్దిపేట జిల్లా మిరుదొడ్డి మండల పరిధిలోని కాసులాబాద్ గ్రామ అభివృద్ధి ధ్యేయంగా మీ ముందుకు వస్తున్న గతంలో పోటీ చేసి స్వల్ప తేడాతో ఓడిపోవడం జరిగింది అయినా ప్రజల మధ్యలో ఉంటూ ప్రజా సమస్యల పైన ఎల్లప్పుడూ ప్రశ్నించిన. మళ్లీ కాసులాబాద్ అభివృద్ధి ధ్యేయంగా మీ ముందుకు వస్తున్న కాసులాబాద్ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తా ఈసారి అవకాశం ఇచ్చి నన్ను గెలిపిస్తే కాసులాబాద్ గ్రామాన్ని మిరుదొడ్డి మండలం లోని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దే బాధ్యత నాది అని ఈ సందర్భంగా ముత్యాల బాబాయ్ కొమురయ్య అన్నారు మీ అమూల్యమైన ఓటును లేడీ పర్స్ గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించండి అని సర్పంచ్ అభ్యర్థి ముత్యాల బాబాయ్ కొమురయ్య అన్నారు.





# అవకాశం ఇవ్వండి..అభివృద్ధి చేస్తాను

- **ఆకునూరు గ్రామ బి.ఆర్.ఎస్. పార్టీ సర్పంచ్ అభ్యర్థి సుంకరి మల్లేష్ గౌడ్**

**చేర్యాల, డిసెంబర్ 9 (సిద్దిపేట పవర్)**

మన ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి సహకారంతో ఆకునూరు గ్రామాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తామని బి.ఆర్.ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి సుంకరి మల్లేష్ గౌడ్ తెలిపారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా గ్రామాన్ని అభివృద్ధి చేసింది బి.ఆర్.ఎస్ పార్టీ సర్పంచ్ లు యేనని, ఇపుడు కూడా మరొక సారి బి.ఆర్.ఎస్ పార్టీ బలపరిచిన నన్ను కూడా గెలిపించి గ్రామ అభివృద్ధికి పాటుపడాలి అని గ్రామ ప్రజలకు విన్నవించాడు.. సుంకరి మల్లేష్ గతంలో జడ్పీటీసీ గాను, రెండు పర్యాయాలు చేర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ గాను సేవలందించారు..



## బన్సీలాల్ పేట లో సోనియమ్మ 79వ జన్మదిన వేడుకలు

**సికింద్రాబాద్, డిసెంబర్ 09 ( సిద్ధిపేట పవర్ ):**

సికింద్రాబాద్, బన్సీలాల్‌పేట్ డివిజన్‌లోని జబ్బర్ కాంప్లెక్స్ లో కాంగ్రెస్ పార్లమెంటరీ చైర్‌పర్సన్ సోనియా గాంధీ 79వ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సికింద్రాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు దీపక్ జాన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. డివిజన్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ఐత చిరంజీవి ఆధ్వర్యంలో పటాకులు కాల్చారు. కేక్ కటింగ్ చేసి, మిఠాయిలను పంచిపెట్టారు. డివిజన్‌కు చెందిన సీనియర్ నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సి.పి. శంకర్, ఎస్. కాంతారావు, నస్రీన్, అనసూయ, దీపికా, శిల్పా, సలోమీ, జి. సాయి



సందీప్, చంద్రశేఖర్, గజానంద్, ఆశిష్, ఎం.ఎం. రాజు, నిరంజన్, మల్లేశ్, లక్ష్మణ్, జగదీశ్, సమ్యూల్, శ్రీహరి, శ్యామ్, కృపా ప్రసాద్, దినేష్ కుమార్, వీరరాజు, భీమ్రావు, మధుర వీరన్, శ్రీనాథ్, నరేందర్, శ్రీనివాస్, మహేష్, రాజశేఖర్, ఎం.పి. సునీల్, శివకుమార్, మార్కండేయ, రామ్ వినయ్, శివ హాజరయ్యారు.

## ఆదం సంతోష్ ఆధ్వర్యంలో...

- **ఘనంగా సోనియమ్మ బర్త్ డే సెలబ్రేషన్స్..**

**సికింద్రాబాద్, డిసెంబర్ 09 ( సిద్ధిపేట పవర్ ):**

అఖిల భారత కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేత, తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలకపాత్ర పోషించిన సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా సికింద్రాబాద్ కంటెస్టెంట్ ఎమ్మెల్యే, ఇంచార్జీ అదం సంతోష్ కుమార్ ఆమెకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సికింద్రాబాద్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో కేక్ కటింగ్, పండ్ల పంపిణీ, స్కూల్ పిల్లలకు సీట్స్ పంపిణీ కార్యక్రమాలు నిర్వహించారు. ప్రజల్లో ఆనందం పంచుకుంటూ ఈ రోజును పండుగలా జరుపుకున్నామని చెప్పారు. ప్రజలందరికీ అందుబాటులో ఉండి, ప్రభుత్వ




పథకాలు ప్రతి ఇంటికి చేరేలా కృషి చేస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో జగ్గూ, సురేష్ లాల్, జహంగీర్, యాదగిరి, ప్రవీణ్ లాల్, కిషోర్ యాదవ్, చక్రపాణి, జలంధర్ రెడ్డి, సందీప్ రాజ్, అనిరుధ్, సాయి యాదవ్, అమర్నాథ్, అనిల్ కుమార్, చక్రం, బబ్లూ, గుంటి కృష్ణ, కరీం, శ్రీనివాస్, కల్పన తదితరులు పాల్గొన్నారు.

## యువత కి అండగా నిలవండి

- **కొమురవెల్లి 4 వ వార్డు అభ్యర్థి గజ్జె వెంకటేష్**

**కొమురవెల్లి, డిసెంబర్ 9 (సిద్దిపేట పవర్)**

గ్రామ అభివృద్ధి కోసం ముందుకు వస్తున్న యువత కి ప్రజలు అందరూ అండగా నిలవాలి అని కొమురవెల్లి 4 వ వార్డు అభ్యర్థి గజ్జె వెంకటేష్ తెలిపారు..ఈ సందర్భంగా గజ్జె వెంకటేష్ మాట్లాడుతూ కొమురవెల్లి లోనే 4 వ వార్డు ను ఆదర్శంగా తీర్చిదిద్దుతానని, దానికి అందరి సహకారం కావాలని విజ్ఞప్తి చేసాడు..అదే విధంగా వార్డు లో ఉన్న సమస్యలు అన్ని తీరుస్తానని హామీ ఇచ్చాడు..వార్డు లో ఉన్న ప్రజలు అందరూ 3 నెంబర్ మీద స్టూల్ గుర్తుకు ఓటు వేయాలి అని వెంకటేష్ విజ్ఞప్తి చేశారు



## గంభీర్ పూర్ గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థి బాణాల సునంద శ్రీనివాస్

**దుబ్బాక సిద్దిపేట పవర్ డిసెంబర్ 9 ప్రతినిధి**

సిద్దిపేట జిల్లా దుబ్బాక మండల పరిధిలోని గంభీర్ పూర్ గ్రామ అభివృద్ధి ధ్యేయంగా మీ ముందుకు వస్తున్న గతంలో పోటీ చేసి స్వల్ప తేడాతో ఓడిపోవడం జరిగింది అయినా ప్రజల మధ్యలో ఉంటూ ప్రజా సమస్యల పైన ఎల్లప్పుడూ ప్రశ్నించిన. మళ్లీ గంభీర్ పూర్అభివృద్ధి ద్వేయంగా మీ ముందుకు వస్తున్న గంభీర్ పూర్ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తా ఈసారి అవకాశం ఇచ్చి నన్ను గెలిపిస్తే దుబ్బాక మండలం లోని గంభీర్ పూర్ ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దే బాధ్యత నాది అని ఈ సందర్భంగా బాణాల సునంద శ్రీనివాస్ అన్నారు మీ అమూల్యమైన ఓటును బ్యాట్ గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించండి అని సర్పంచ్ అభ్యర్థి బాణాల సునంద శ్రీనివాస్ అన్నారు.




## పోష్ యాక్ట్–2013పై అవగాహన ర్యాలీ...

**సికింద్రాబాద్, డిసెంబర్ 09 ( సిద్ధిపేట పవర్ ) :**

పని ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపుల నివారణకు కఠినంగా అమలు అవుతున్న పోష్ యాక్ట్-2013 గురించి అవగాహన కల్పించేందుకు మహిళా శిశు సంక్షేమ శాఖ హైదరాబాద్ జిల్లా కమిటీ, యాక్షన్ ఎయిడ్, భరోసా సంయుక్తంగా మంగళవారం అవగాహన ర్యాలీ నిర్వహించింది. న్యూ బోయిగూడ నుంచి గాంధీ ఆస్పత్రి ఎదురుగా ఉన్న మహాత్మా గాంధీ విగ్రహం వరకు ర్యాలీ సాగింది. ర్యాలీని మహిళా శిశు సంక్షేమ శాఖ సికింద్రాబాద్ ప్రాజెక్టు సిడిపిఓ డాక్టర్ స్వప్న ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ...కుటుంబాభివృద్ధికి ముందడుగు వేసిన మహిళలు పని ప్రదేశాల్లో లైంగిక, మానసిక వేధింపులకు గురవుతున్న ఘటనలు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి బాధితులకు పోష్ చట్టం రక్షణగా నిలుస్తుందన్నారు. నిందితులకు తీవ్ర శిక్షలు తప్పవని, ప్రతి సంస్థ మహిళలకు రక్షణ కల్పించే బాధ్యత వహించాలని సూచించారు. హైకోర్టు న్యాయవాది,




హైదరాబాద్ జిల్లా కమిటీ సభ్యురాలు టీ. సుభాషిణి మాట్లాడుతూ ..ప్రతి కంపెనీ, ఇండస్ట్రీ, ఆర్గనైజ్డ్-అనార్గనైజ్డ్ సెక్టార్లలో పదికి పైగా మహిళలు పనిచేస్తే ఐసీసీ ఏర్పాటు చేయడం తప్పనిసరి అని గుర్తుచేశారు. ఐసీసీ లేకపోతే రూ.50 వేల వరకు జరిమానా విధించే అవకాశం ఉందని తెలిపారు. పోష్ యాక్ట్‌పై సంస్థలు విస్తృత ప్రచారం చేయాలని, కార్యాలయాల్లో బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా లోకల్ కమిటీ సభ్యులు వందన పాల్, శైలజ, దీపికతో పాటు భరోసా, యాక్షన్ ఎయిడ్ ప్రతినిధులు, అంగన్‌వాడీ టీచర్లు, మహిళలు పాల్గొన్నారు.

## నంగునూరు లో ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

**నంగునూరు, డిసెంబర్ (సిద్దిపేట పవర్)**



అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అగ్ర నాయకురాలు శ్రీమతి సోనియా గాంధీ జన్మదిన వేడుకలు మంగళవారం నంగునూరు మండల కేంద్రంలో ఘనంగా జరిగాయి. కాంగ్రెస్ పార్టీ మండల మాజీ అధ్యక్షుడు ఇమ్రాన్, సిద్దిపేట జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సాదుల పవన్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో కేక్ కట్ చేసి, కార్యకర్తలు ఒకరికి ఒకరు స్వీట్లు పంచుకున్నారు. ఈ సందర్భంగా సాదుల పవన్ కుమార్, ఇమ్రాన్ మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చిన దేవత సోనియా గాంధీ అని కొనియాడారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తూ అభివృద్ధిలో దూసుకు పోతుందని అన్నారు. పేద ప్రజల అభివృద్ధి, సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో బడే అశోక్, బోజు రాములు, బడుగు సదానందం, పల్లపు బాను, శ్రీధర్, నగేష్, నవీన్, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

## గంభీర్ పూర్ 2 వార్డును అభివృద్ధి కోసం కలిసికట్టుగా పని చేస్తా



- **నీరటి నర్సింలు 2వ వార్డు అభ్యర్థిగా**

**దుబ్బాక సిద్దిపేట పవర్ డిసెంబర్ 9ప్రతినిధి**

సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం గంభీర్ పూర్ 2వ వార్డు సభ్యుల ఎన్నికల్లో భాగంగా గంభీర్ పూర్ చెందిన నీరటినర్సింలు సామాజిక కుటుంబానికి చెందిన నేనునీరటి నర్సింలు అభ్యర్థి గా 2వ వార్డు అభివృద్ధి కోసం 2 వార్డులో ఉన్న సమస్యల పైన తాను ప్రజలతో మమేకమై 2వ వార్డు అభివృద్ధి కోసం కృషి చేస్తానని వార్డు అభ్యర్థిగా గెలిపించాలని గ్యాస్ పొయ్యి గుర్తుకు ఓటు వేసి వార్డు అభివృద్ధి కోసం అందుబాటులో ఉండి అందరికీ సేవ చేసే అవకాశం ఇవ్వాలని 2అవార్డు అభ్యర్థుగా కోరుతున్నాను.

## జిల్లాలో మొదటి విడత స్థానిక సంస్థల ఎన్నికలకు పోలీస్ బందోబస్త్

**సిద్దిపేట పవర్ సిద్దిపేట డిసెంబర్ 9**

మొదటి విడత ఎన్నికల నేపథ్యంలో 163 BNSS (144 సెక్షన్ ) అమల్లో ఉన్నందున ఎన్నికల కేంద్రాల పరిసరాల్లో 100 మీటర్ల పరిధిలో ఐదుగురు లేదా అంతకన్నా ఎక్కువ వ్యక్తులు గుంపులుగా గుమికూడరాదు.

పోలింగ్‌కు 44 గంటల ముందు నుండి , అనగా 09122025 సాయంత్రం 5:00 గంటల నుంచి పోలింగ్ పూర్తయ్యే వరకు, సైలెంట్ పీరియడ్ అమల్లో ఉంటుంది. ఈ సమయంలో ఎన్నికల సభలు, సమావేశాలు, ఇంటింటా ప్రచారం, లౌడ్‌స్పీకర్ వినియోగం, ర్యాలీలు, బైక్ ర్యాలీలు పూర్తిగా నిషేధం.

పోలింగ్ కేంద్రానికి 100 మీటర్ల లోపల, ఓటర్లు పోలింగ్ కేంద్రానికి వెళ్లే మార్గంలో లేదా దానికి సంబంధించిన వీధుల్లో ఎలాంటి ప్రచారం, అడ్డంకులు, ఉద్రేకం లేదా ప్రలోభాలను సృష్టించకూడదు. పోలింగ్ కేంద్రం నుండి 200 మీటర్ల దూరం లోపల ఎలాంటి బూత్‌లను ఏర్పాటు చేయడానికి అనుమతి లేదు. అభ్యర్థికి లేదా వారి పక్షాన ఒక్క బూత్‌ను మాత్రమే 200 మీటర్ల పరిధికి వెలుపల ఏర్పాటు చేయాలి. ప్రతి బూత్‌కు ఒక టేబుల్ మరియు రెండు కుర్చీలు మాత్రమే అనుమతించబడతాయి. వాతావరణ పరిస్థితుల నుండి రక్షించుకోవడానికి గొడుగు లేదా టర్పాలిన్ ముక్కను ఉపయోగించవచ్చు. బూత్‌ను టెంట్లు లేదా ఇతర మార్గాల ద్వారా మూసివేయడానికి వీలులేదు. బూత్‌ల ఏర్పాటుకు సంబంధించి రిటర్నింగ్ అధికారికి లిఖితపూర్వకంగా తెలియజేయాలి మరియు స్థానిక అధికారుల నుండి లిఖితపూర్వక అనుమతి తప్పనిసరిగా పొందాలి.

ఓటర్లకు అనధికారిక గుర్తింపు చీటీలను జారీ చేయడానికి మాత్రమే ఈ బూత్‌లను ఉపయోగించాలి. ఈ చీటీలపై అభ్యర్థి పేరు లేదా గుర్తు లేదా రాజకీయ పార్టీ పేరు ఉండకూడదు. కేవలం తెల్ల కాగితంపై మాత్రమే ముద్రించాలి. పోలింగ్ స్టేషన్ ప్రాంగణంలో లేదా 100 మీటర్ల పరిధి లోపల ఫోన్లు, కార్‌డ్‌లెస్ ఫోన్‌లు, వైర్‌లెస్ సెట్‌లు వంటి ఎలక్ట్రానిక్ పరికరాలను ఉపయోగించడానికి లేదా తమ వద్ద ఉంచుకోవడానికి అనుమతి లేదు.ఎన్నికల భద్రత దృష్ట్యా, మద్యం దుకాణాలు (వైన్ షాపులు) డిసెంబర్ 9వ తేదీ సాయంత్రం 05:00 గంటల నుండి 12వ తేదీ ఉదయం 10:00 గంటల వరకు పూర్తిగా మూసి ఉంచవలెను. ఎవరైనా మద్యం అక్రమంగా రవాణా చేసినా, నిల్వ చేసినా లేదా తమ వద్ద ఉంచుకున్నా , వారిపై కేసులు నమోదు చేయబడుతుంది.

ఓటర్లు పోలింగ్ కేంద్రం లోపలికి గుర్తింపు కార్డ్ ( ఓటర్ కార్డు, ఆధార్ కార్డు etc..) మాత్రమే అనుమతించబడుతుంది. పోలింగ్ కేంద్రంలోకి సిరా (ఇంక్), వాటర్ బాటిళ్లు,



కత్తులు లేదా భద్రతా సిబ్బంది అనుమానించే ఇతర ఎలాంటి వస్తువులను కూడా తమ వెంట తీసుకురావడానికి అనుమతి లేదు.

పోలింగ్ పూర్తయ్యే వరకు పోలింగ్ కేంద్రాల పరిసరాలలో స్థానికేతరులు లేదా బయటి వ్యక్తులు ఎవరూ ఉండరాదు.

ఓటర్లు పోలింగ్ కేంద్రానికి వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్న వెంటనే, ఎక్కడా గుమిగూడకుండా వెంటనే తమ నివాసాలకు తిరిగి వెళ్లాలి.పోలింగ్ ప్రక్రియ పూర్తయిన తర్వాత విజయోత్సవ ర్యాలీలు, ఊరేగింపులు లేదా ప్రదర్శనలు నిర్వహించడానికి అనుమతి లేదు. నిషేధాన్ని ఉల్లంఘించి ఎవరైనా ర్యాలీలు నిర్వహించినట్లయితే, వారిపై కేసులు నమోదు చేయబడుతుంది. ఎన్నికలు స్వచ్ఛంగా, ప్రశాంతంగా జరగేందుకు ప్రజలు పోలీసులకు పూర్తి సహకారంఅందించాలని కోరడమైనది

## అవకాశం ఒక్కసారిఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా.

- **10వ వార్డు మెంబర్ అభ్యర్థిగా దేవా గౌడ్**

**సిద్దిపేట పవర్ డిసెంబర్ 9.**

సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం గంభీర్ పూర్ గ్రామంలో గ్రామపంచాయతీ 10 వార్డ్ అభ్యర్థి దేవా గౌడ్ మీ ముందుకు వస్తున్నాను 10 వార్డును అన్ని రకాలుగా అభివృద్ధి చేసి చూపిస్తా అవకాశం ఇవ్వండి 10 వార్డు అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తా మీరు వేసే ఈ ఓటు ఐదు సంవత్సరాల విలువ చేసే అత్యంత కీలకమైన ఓటు మద్యానికి మాంసానికి బానిసలు కాకుండా భారత రాజ్యాంగం మనకు కల్పించిన ఓటు హక్కును స్వయంగా మనమే వినియోగించుకుని మన వార్డు అభివృద్ధికి నాతో మీకు ఎంత సహాయం కావాలో అంత చేసి చూపిస్తా అని ఈ సందర్భంగా గంభీర్ పూర్




దేవా గౌడ్ అన్నారు 10 వార్డ్ అభ్యర్థిగా భారీ మెజారిటీతో గెలిపించి 10 వార్డ్ అభివృద్ధికి మరిన్ని నిధులను సమకూరుస్తానని ఆశనొల్ల దేవ గౌడ్ఈ సందర్భంగా అన్నారు మీ అమూల్యమైన ఓటు గౌను గుర్తుకు వేసి గ్రామపంచాయతీకి మెంబర్ నన్ను పంపించగలరని కోరుతున్నాను

## నేను మీ బిడ్డను ఆశీర్వదించండి

**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి:**

జగదేవపూర్ మండలం అంతాయి గూడ గ్రామ సర్పంచ్ అభ్యర్థి తీగుళ్ల లక్ష్మి సత్యం ఇంటింటి ప్రచారం లో భాగంగా ప్రచారం లో జోరుగా దూకుపోతున్నారనీ గెలుపే లక్ష్యం ప్రతి గడప గడపకు వెళుతున్న ప్రజల మన్నలు పొందుతున్నారని అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేను మీ బిడ్డను ఆశీర్వదించండి. గ్రామంలోని ఏ సమస్యలైన పరిష్కారం కొరకు మీ బిడ్డగా ఆదరించి మీ అమూల్యమైన ఓటు వేసి ఆశీర్వదిస్తూ గెలిపించాలని కోరారు.



## ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

- **ఉంగరం గుర్తుకు ఓటేసి సేవ చేసే భాగ్యం కల్పించండి**
- **పార్టీలకతీతంగా గ్రామాన్ని అభివృద్ధి చేసుకుందాం**
- **రామక్కపేట సర్పంచ్ అభ్యర్థి డాక్టర్ కొండ విటోభ**

**దుబ్బాక సిద్దిపేట పవర్ డిసెంబర్:9 ప్రతినిధి**

ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్ది అభివృద్ధిలో రామక్కపేట గ్రామంను అగ్రగామిగా ముందు ఉంచుతానని రామక్కపేట సర్పంచ్ అభ్యర్థి డాక్టర్ కొండ విటోభ అన్నారు.దుబ్బాక మండల పరిధిలోని రామక్కపేట గ్రామంలో రామక్కపేట సర్పంచ్ అభ్యర్థి డాక్టర్ కొండ విటోభ పద్మశాలి సమాజం,ఓటర్లతో కలిసి ఇంటింట ప్రచారాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఓటర్లతో మాట్లాడుతూ నేను గ్రామానికి వైద్య సేవకుడిగా మీకు సూపరిచితుడిని అన్ని వేళలో మీకు అందుబాటులో ఉంటానాని సర్పంచ్ గా ఉంగరం గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు. గ్రామంలోని అనేక అభివృద్ధి పనులు నిలిచిపోయాయని ఇంకా పరిష్కారం కావాల్సిన పనులు ఎన్నో ఉన్నాయని వాటిని అధికారులతో మాట్లాడి పరిష్కరించే దిశగా గ్రామంలోని పలు కుల సంఘాల నాయకులు మహిళా సంఘాలు గ్రామస్తుల సహాయ సహకారాలతో ముందుకు సాగుతానని గ్రామ అభివృద్ధి కోసం చేపట్టబోయే ప్రతి కార్యక్రమం ప్రజలకు తెలియజేసిన తర్వాతనే శ్రీకారం చుడతానని తెలిపారు. ప్రభుత్వ ప్రయోజన పథకాలు అర్హులైన ప్రతి కుటుంబాలకు అందేలా చూస్తానని యువతకు ఉపాధి అవకాశాలు మహిళా సంఘాల సభ్యుల శ్రేయస్సు కోసం అభివృద్ధి చేస్తానని తాను అబద్ధాలు చెప్పానని చెప్పిన అభివృద్ధి చేసి చూపిస్థానని ప్రజాసేవయే లక్ష్యంగా పుట్టిన ఊరికి సేవ చేసుకొనే అవకాశం కల్పించాలని తెలిపారు. ఒకసారి ఆలోచించి ఈ ఎన్నికల్లో ఉంగరం గుర్తుకు ఓటు వేసి సర్పంచ్ గా గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

